https://teluguislam.net



# లైలతుల్ ఖద్ర్

**142వ అంశం:** లైలతుల్ ఖద్ర్ (ఘనమైన రేయిలో) దైవారాధన చేస్తే గతంలో జరిగిన పాపాలన్నీ మన్నించబడతాయి.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: مَنْ قَامَ رَمَضَانَ إِيْمَانًا وَاحْتِسَابًا غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ. متفق عليه[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఎవరయితే లైలతుల్ ఖద్ర్ (ఘనమైన రేయి)లో విశ్వాసంతో, పుణ్య ఫలాపేక్షతో నమాజు చేస్తారో వారి వల్ల గతంలో జరిగిన పాపాలన్నీ మన్నించబడతాయి. (బుఖారీ-ముస్లిం)[1]

**143వ అంశం:** లైలతుల్ ఖద్ర్ భాగ్యాన్ని పొందలేకపోయినవాడు మహా దురదృష్టవంతుడు

وَعَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: دَخَلَ رَمَضَانُ فَقَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (إِنَّ هٰذَا الشَّهْرُ قَدْ حَضَرَكُمْ وَفِيْهِ لَيْلَةٌ خَيْرٌ مِّنْ أَلْفِ شَهْرٍ مَنْ حُرِمَهَا فَقَدْ حُرِمَ الْخَيْرَ كُلَّهُ وَلَا يُحْرَمُ خَيْرَهَا إِلَّا كُلُّ مَحْرُوْمٍ) رواه ابن ماجة[2] (حسن)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం : రమజాన్ నెల ప్రారంభం అయినప్పుడు దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు : ఇప్పుడు మీరున్న నెలలో ఒక రేయి ఉంది. అది వేయి నెలల కంటే శ్రేష్ఠమైనది. దాన్ని పొందలేకపోయిన వాడు వాస్తవానికి శుభాలన్నిటినీ కోల్పోయాడు. నిజం చెప్పాలంటే ఎంతో దురదృష్టవంతులే దాని శుభాలను కోల్పోతారు. (ఇబ్నెమాజా-హసన్)[2]

**144వ అంశం:** లైలతుల్ ఖద్ర్‌ని రమజాన్ మాసపు చివరి దశకంలోని బేసి రాత్రుల్లో అన్వేషించాలి.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (تَحَرَّوْا لَيْلَةَ الْقَدْرِ فِي الْوِتْرِ مِنَ الْعَشْرِ الْأَوَاخِرِ مِنْ رَمَضَانَ) رواه البخاري[1]

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : రమజాన్ మాసపు చివరి పదిరోజుల్లోని బేసిరాత్రుల్లో లైలతుల్ ఖద్ర్ (ఘనమైన రేయి)ని అన్వేషించండి. (బుఖారీ)[3]

---

1) సహీహ్ బుఖారీ, ఉపవాస ప్రకరణం
2) అల్ బానీ గారి సహీహ్ సునన ఇబ్నెమాజా మొదటి సంపుటి 1333వ హదీసు
3) ఉపవాస ప్రకరణం

https://teluguislam.net



**145వ అంశం:** రమజాన్ మాసపు చివరి పదిరోజుల్లో వీలైనంత ఎక్కువగా దైవారాధన చేయాలి.

**146వ అంశం:** రమజాన్ మాసపు చివరి పదిరోజుల్లో తమ ఇంటి వారికి ప్రత్యేకంగా దైవారాధన కోసం పురికొల్పటం దైవప్రవక్త విధానం.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنهَا قَالَتْ : كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَجْتَهِدُ فِي الْعَشْرِ الْأَوَاخِرِ مَالَا يَجْتَهِدُ فِي غَيْرِهِ. رواه ابن ماجه[2] (صحيح)

1) హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) రమజాన్ మాసపు చివరి పదిరోజుల్లో ఇతర దినాల కన్నా చాలా ఎక్కువగా శ్రమపడి దైవారాధన చేసేవారు. (ఇబ్నెమాజా-సహీహ్)[1]

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا دَخَلَ الْعَشْرُ شَدَّ مِئْزَرَهُ وَاَحْيَى لَيْلَهُ وَأَيْقَظَ أَهْلَهُ. متفق عليه[3]

2) హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : రమజాన్ మాసపు చివరి దశకం మొదలవగానే దైవప్రవక్త (సల్లం) (దైవారాధన కోసం) నడుం బిగించేవారు. రాత్రిళ్లు జాగారం చేసి (దైవారాధనలో గడిపేవారు.) తమ ఇంటి వారిని కూడా మేల్కొలిపేవారు. (బుఖారీ-ముస్లిం)[2]

**147వ అంశం :** చివరి దశకంలోని అన్ని రాత్రులూ జాగారం చేసే తీరికలేనివారు పూర్తి లైలతుల్ ఖద్ర్ పుణ్యాన్ని పొందాలనుకుంటే ఈ క్రింది రెండు హదీసులు చదవండి.

عَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللهُ عَنهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّهُ مَنْ قَامَ مَعَ الْإِمَامِ حَتَّى يَنْصَرِفَ كُتِبَ لَهُ قِيَامُ لَيْلَةٍ. رواه الترمذي[1]

హజ్రత్ అబూ జర్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : (రమజాన్ మాసంలో) ఇమామ్ తిరిగి వెళ్ళే వరకూ అతని వెంట (సామూహికంగా తరావీహ్) నమాజు చేస్తే రాత్రంతా నమాజు చేసినంత పుణ్యం లభిస్తుంది. (తిర్మిజీ)[3]

عَنْ عُثْمَانَ ابْنِ عَفَّانَ رَضِيَ اللهُ عَنهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ: مَنْ صَلَّى الْعِشَاءَ فِي جَمَاعَةٍ فَكَأَنَّمَا قَامَ نِصْفَ اللَّيْلِ وَمَنْ صَلَّى الصُّبْحَ فِي جَمَاعَةٍ فَكَأَنَّمَا صَلَّى اللَّيْلَ كُلَّهُ. رواه مسلم[2]

---

1) అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1429వ హదీసు

2) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 730వ హదీసు

3) అల్‌బానీ గారి సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 1646వ హదీసు

https://teluguislam.net



దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని ఉస్మాన్ బిన్ అప్ఫాన్ (రజి) తెలియజేశారు: ఇషా నమాజును సామూహికంగా నెరవేర్చిన వారికి అర్థరాత్రి వరకు నమాజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది. దాంతో పాటు ఉదయం నమాజును కూడా సామూహికంగా నెరవేర్చిన వారికి రాత్రంతా నమాజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది. *(ముస్లిం)*[1]

**148వ అంశం : దైవప్రవక్త (సల్లం) రమజాన్ మాసంలో అత్యధికంగా ఖురాన్ పారాయణం చేసేవారు. అమితంగా దానధర్మాలు చేసేవారు.**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَجْوَدَ النَّاسِ بِالْخَيْرِ وَكَانَ أَجْوَدَ مَا يَكُوْنُ فِي رَمَضَانَ حِيْنَ يَلْقَاهُ جِبْرِيْلُ وَكَانَ جِبْرِيْلُ عَلَيْهِ السَّلَامُ يَلْقَاهُ كُلَّ لَيْلَةٍ فِي رَمَضَانَ حَتَّى يَنْسَلِخَ يَعْرِضُ عَلَيْهِ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ الْقُرْآنَ، فَإِذَا لَقِيَهُ جِبْرِيْلُ عَلَيْهِ السَّلَامُ كَانَ أَجْوَدَ بِالْخَيْرِ مِنَ الرِّيْحِ الْمُرْسَلَةِ. متفق عليه[2]

హజ్రత్ ఇబ్నెఅబ్బాస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ప్రజలందరిలో కెల్లా అత్యధికంగా దానధర్మాలు చేసేవారు. రమజాన్ మాసంలో జిబ్రయీల్ దూతను కలిసినప్పుడయితే ఆయన ఇంకా ఎక్కువగా దానధర్మాలు చేసేవారు. రమజాన్ నెలలో జిబ్రయీల్ ప్రతిరాత్రి ఆయన్ని కలుస్తూ ఉండేవారు. ఆయన రమజాన్ నెలసాంతం జిబ్రయీల్‌కు ఖురాన్ వినిపించేవారు. జిబ్రయీల్ ఆయన్ని కలిసినప్పుడు ఆయన దాతృగుణం ప్రభంజనం కన్నా చురుకుగా మారిపోయేది. *(బుఖారీ-ముస్లిం)*[2]

**149వ అంశం : లైలతుల్ ఖద్ర్‌లో ఈ దుఆ చేయటం సంప్రదాయం**

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قُلْتُ يَارَسُوْلَ اللهِ أَرَأَيْتَ إِنْ عَلِمْتُ أَيُّ لَيْلَةٍ لَيْلَةُ الْقَدْرِ مَا أَقُوْلُ فِيْهَا؟ قَالَ: (قُوْلِيْ اللَّهُمَّ إِنَّكَ عَفُوٌّ تُحِبُّ الْعَفْوَ فَاعْفُ عَنِّيْ)

رواه الترمذي[3] (صحيح)

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : నేను దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ "దైవప్రవక్తా! ఒకవేళ నేను ఘనమైన రేయిని పొందగలిగితే ఆ రోజు రాత్రి నేను ఏమని దుఆ చేయాలి?" అని అడిగాను. అందుకాయన "అల్లాహుమ్మ ఇన్నక అఫువ్వున్ తుహిబ్బుల్ అఫ్వ ఫాఫు అన్నీ" (అల్లాహ్! నీవు మన్నించేవాడవు. మన్నింపుని ఎంతగానో ఇష్టపడతావు. కనుక నన్ను క్షమించు.) అని దుఆ చెయ్యి అని చెప్పారు. *(తిర్మిజీ-సహీహ్)*[3]

---

*1) అల్‌బానీ గారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం - 324వ హదీసు*

*2) సహీహ్ బుఖారీ ఉపవాస ప్రకరణం*

*3) అల్‌బానీ గారి సహీహ్ సునన్ తిర్మిజీ 3513వ హదీసు*